భారీ మెజారిటీతో షర్మిలమ్మ విజయం ఖాయం: సింగం

విశాలాంధ్ర-వేంపల్లె: కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి భారీ మెజారిటీతో విజయం ఖాయ మని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కడప జిల్లా ప్రజలు ఈ దఫా మార్పు కోరు కున్నారన్నారు. పైగా షర్మిలాతో పాటు ఆమె సోదరి సునితారెడ్డి కూడా ఎన్నికలలో విస్తృత ప్రచారం నిర్వ హించారన్నారు. పైగా తమకు న్యాయం చేయండంటూ కొంగుచాచి అడుగుతున్నాంటూ వారి చేసిన ప్రసంగం జిల్లా ప్రజలను ఆకట్టుకుందన్నారు. కడప పార్లమెంటు పరిధిలో అన్ని వర్గాల ప్రజలు వైఎస్ షర్మిలారెడ్డికి అండగా నిలిచారన్నారు. షర్మిలారెడ్డి గెలుపు చారిత్రక అవసరమన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి చెందాలంటే వైఎస్ షర్మిలారెడ్డి వంటి నేతలు చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ఈ మాట ప్రజల నుంచి వినవచ్చిందని ఆయన వెల్లడించారు. పోలింగ్ సరళిని చూస్తే ఈ దఫా సర్మిలమ్మకు అత్యధిక ఓట్లు వేసినట్లు తెలిసిందన్నారు. ఈ నెల 4వ తేదీన వెలువడే ఎన్ని కలల్లో షర్మిలారెడ్డి సుమారు రెండులక్షల ఓట్ల మెజారిటీపైనే విజయం సాధించే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. మొత్తంమీద కడప ఎంపీ అభ్యర్థిగా షర్మిలారెడ్డి విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 02, జూన్ - 2024 | 8 పేజీలు

కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలి

- ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పగ డ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అభి షిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. శనివారం రాయ చోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఓట్ల లెక్కిం పు కేంద్రాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ జరిగే ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాటు పగడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. కౌంటింగ్ కేంద్రంలో బ్యారికెడింగు పటిష్టంగా ఉండా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 12 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కొరకు ప్రతి టేబుల్‌కు ఒక ఏఆర్ఓ, ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటా రన్నారు. ఈవీఎం కౌంటింగ్ సంబంధించి ప్రతి టేబుల్ కు ముగ్గురు సిబ్బంది ఉంటారని ఇందులో ఒక కౌంటింగ్ సూపర్వై జర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. కౌం టింగ్ అధికారులు, సిబ్బంది కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని తమకు కేటాయించిన కౌంటింగ్ సెంటర్‌కు వెళ్లి రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాల న్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలను తప్పక పాటించా లన్నారు. ఎన్నికల పరిశీలకులకు అవసరమైన గదు లను ఏర్పాటు చేసి అబ్జర్వర్ రూములో టీవీ

2

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగి.. త్వరి తగతిన ఫలితాలు వెల్లడి అయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, పాటించవలసిన నిబంధనలపై.. నగర పాలక సంస్థ కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్‌లతోకలిసి.. గుర్తింపు పొందిన

2

ఆది -సుధీర్‌ల మధ్య హోరహోరి పోరు.?

భారీ మెజారిటీ కోల్పోనున్న సుధీర్
స్వల్ప మెజారిటీ పై ఇరువురి నేతల ధీమా

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర రాజకీయాలు ఒక ఎత్తయితే జమ్మలమడుగు రాజకీయం మరో ఎత్తు ఎందుకంటె ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలు నడిచేటివి కానీ ప్రస్తుతం అందరు ఫ్యాక్షన్ కు దూరంగానే ఉండారని చెప్పొచ్చు ఆలా అని ఫ్యాక్షన్ లేదని చెప్పలేం ఎందుకంటె ఎప్పుడు ఏమి జరుగునో ఎవరికి తెలియదు కనుక. ప్రస్తుతం మాజీ మంత్రి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి కూటమి తరుపున పోటీలో ఉండగా ఎమ్మెల్యే డా. మూలే సుధీర్ రెడ్డి వైకాపా తరుపున సీనియర్ రాజకీయ నాయకురాలు అల్లే ప్రభావతి స్వతంత్ర అభ్యర్థి బ రిలో వున్నారు. 2019 ఎన్నికలలో 54 వేల మెజారిటీ తో గెలుపొందిన సుధీర్ రెడ్డి భారీ మెజారిటీ ని కోల్పోనున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గత ఎన్నికలలో వైయస్సార్ ఫ్యామిలీ మీద వున్నా అభిమానం తో సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో జమ్మలమడుగు నియోజకవర్గం ఓటర్లు గెలిపించారు. 2024 లో సుధీర్ గెలుపు నల్లేరు మీద నడకే లే అని అందరు అనుకున్నారు. కానీ పరిస్థితులు తారుమారు అయ్యో అవకాశాలు కనిపిస్తున్నాయి.

మెజారిటీ తగ్గడానికి ఎమ్మెల్యే కారణమా?

ఎమ్మెల్యే వ్యవహార శైలితోనే చాలా వరకు భారీ మెజారిటీ తగ్గిందని వైసీపీ నేతలే చెబుతున్నారు. అందుకు కారణాలు లేకపోలేదు సీనియర్ వైసీపీ కార్యకర్తలను మరియు వైయస్సార్ అభిమానుల పై ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపణలు వున్నాయి. చాలా వరకు వైసీపీ నేతలు ఎంపీ అవినాష్ రెడ్డి దగ్గరకు వెళ్లి తమ పనులను చక్కదిద్దుకున్నారు. పనిలో పనిగా ఎమ్మెల్యే వ్యవహారంపై పిర్యాదులు కూడా చేసి నట్టు సమాచారం. మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి రాకతో మరింత బలపడాల్సిన ఎమ్మెల్యే పిఆర్‌తో

2

బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ వద్ద వాల్స్ మరమ్మత్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని అంతర్భా గమైన ఎడమ కాలువ నుండి బద్వేల్ మున్సిపాలిటీకి బ్రహ్మంసాగర్ నుండి వెల్లే రక్షిత మంచినీరు వాల్స్ మరమ్మత్తు పనులను చేపట్టడం జరుగు తుంది. వాల్స్ రిపేర్ పనులను అధికారులు స్పందించి పనులు వేగవం తంగా చేపడుతున్నారు. ట్రాన్స్‌ఫారాల్లో లోడు తక్కువ కావడంతో పంపింగ్ మోటార్స్ పనిచేయకపోవడం మోటార్లు రిపేర్ జరుగుతున్నాయని విద్యుత్ అధికారులు అక్కడ మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి ప్రజలకు రక్షిత మంచినీరు అందించే విశయంలో అధికారులు దృష్టి పెట్టాలని బ్రహ్మంగారి మఠం నుండి బద్వేల్ మున్సిపాలిటీకి బ్రహ్మంసాగర్ రక్షిత మంచినీరు అందించే విశయంలో అప్పటి కాంగ్రేస్ ముఖ్యమంత్రి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో కాంగ్రేస్ అగ్రనేత సోనియాగాంధీ ఆధ్వ ర్యంలో రక్షిత మంచినీరు పథకాన్ని కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు రక్షిత మంచినీరు అందించే విశయంలో ప్రత్యేక దృష్టి పెట్టార న్నారు. బ్రహ్మంసాగర్ నుండి బ్రహ్మంగారి మఠంలో ఉన్న అన్ని గ్రామాలకు ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలని క్లోరైడ్ వాటర్ ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకూడదని ప్రత్యేకంగా నిధులు కేటాయించి రక్షిత మంచినీరు ఈ మండలాన్ని కూడ అందించే విశయంలో విజయాన్ని సాధించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, గత టిడిపి ప్రభుత్వం ఇప్పటికి ప్రభుత్వం కొంత పైప్‌లైన్ వల్ల గ్రామాలకు నీళ్లను ఇచ్చే విషయంలో కొంత నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ అందించలేకపోతున్నారన్నారు. అధికారులు కూడ పంపింగ్ మోటార్స్ రిపేర్ అంతంత మాత్రమే చేస్తూ వాటర్ క్లీనింగ్ చేసే విశయంలో కొంత నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగస్థులు రక్షిత మంచినీటిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కేన్సర్ నియంత్రణ మనందరి బాధ్యత: ప్రిన్సిపల్ శ్రీదేవి

విశాలాంధ్ర-పులివెందుల: కేన్సర్ నియంత్రణ మనందరి బాధ్యతని డాక్టర్ వైయస్సార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కడప సర్వజన ఆసుపత్రిల ఆధ్వర్యంలో శనివారం పులివెందుల వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి వైద్యులకు రెండు రోజుల పాటు నిర్వహించిన కాన్సర్ నియంత్రణ పై శిక్షణా కార్యక్రమాలు శనివారం ముగిశాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి మాట్లా డుతూ ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం 2022లో భారతదేశంలో కొత్తగా క్యాన్సర్ కేసుల సంఖ్య 14 లక్షల 61 వేలు పై చిలుకుగా ఉంది, దాదాపు 10 లక్షల వరకు మృతి చెందారని, ప్రస్తుతం దాదాపు 38 లక్షల మంది కాన్సర్‌తో బాధ పడుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయని, భారతదేశం లోని ప్రతి తొమ్మిది మందిలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారిన పడుతున్నారని ముఖ్యంగా, పురుషులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ అత్యధిక స్థానంలో ఉందన్నారు.అయితే రొమ్ము క్యాన్సర్ ఆడవారిలో అగ్రస్థానంలో ఉందన్నారు. బాల్య క్యాన్సర్లలో (0-14 సంవత్సరాలు), లింఫోయిడ్ లుకేమియా ప్రధాన స్థానంలో ఉంది అని, ఇది బాలుర లో 29.2శాతం బాలికలలో 24.2శాతం 2020తో పోల్చితే 2025 నాటికి 12.8శాతం క్యాన్సర్ శాతానికి పెరుగుతుందని అంచనా వేయబడిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో వైద్యులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరం ఈ శిక్షణ ద్వారా కాన్సర్ నిర్ధారణ పరీక్షలు అనుమానంగా ఉన్న రోగు లకు ప్రతి ఒక్కరికి నిర్వహించేలా వైద్య బృందం చర్యలు తీసు కోవాలని,కాన్సర్ ను నియంత్రించవలసిన అవసరం

2

కేన్సర్ నియంత్రణ మనందరి బాధ్యత: ప్రిన్సిపల్ శ్రీదేవి

(మొదటి పేజీ తరువాయి)

ఎంతైనా ఉందని శిక్షణ పొందిన వైద్యులతో పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాప్తి నియంత్రణ మార్గాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు పూర్తి ఉచితంగా నిర్వహించే ఈ కాన్సర్ నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్ ను గుర్తించడం తో పాటు కాన్సర్ వ్యాప్తిని నియంత్రణకు మనవంతు బాధ్యతగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. కార్యక్రమం లో క్యాన్సర్ ముందస్తు నివారణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జీవనప్రియ, ఇన్ ఛార్జ్ నోడల్ అధికారి డాక్టర్ కేశవ కుమార్, డాక్టర్ శంకర్ రెడ్డి,డాక్టర్ విగ్నేష్, డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ షాలిని,డాక్టర్ ప్రవీణ, డాక్టర్ దినకర్, డాక్టర్ నాగజ్యోతి, డాక్టర్ అనన్య, డాక్టర్ రజిని, డాక్టర్ హర్షిత, డాక్టర్ నవీన్, డాక్టర్ హరికృష్ణ లు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో...చేస్తున్న ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్స్ లేఅవుట్, కౌంటింగ్ ఏజెంట్ల అపాయింట్మెంట్ పద్ధతి, కౌంటింగ్ హాలులో పాటించాల్సిన నియమాలు, చెయ్యకూడని పనులు, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు విధానం, కౌంటింగ్ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలి ? ఎంతమందిని నియమించాలి? ఫుడ్ అరేంజ్మెంట్స్, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్, మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, త్రీ లేయర్ సెక్యూరిటీ విధానం తదితర అంశాలలో తీసుకున్న చర్యలను అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లకు జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిగా సహకరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు సూచనలను పక్కాగా పాటించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో అత్యంత పటిష్టంగా మూడు లేయర్ల బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. కౌంటింగ్ హాలులో క్రమశిక్షణతో ఉండాలని... ఏవైనా సందేహాలు వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనవసర అల్లర్లు, సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గెలుపు ఓటములు సహజం. వాటిని సమభావంతో తీసుకోవాలన్నారు. జూన్ 4న ఉదయం 5 గంటలకు సిబ్బంది 3వ దశ రాండనైజేషన్ చేసి కౌంటింగ్ టేబుల్స్ అలాట్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటలకు స్ట్రాంగ్ రూములు తెరవడం జరుగుతుందని, 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. కౌంటింగ్ నాడు ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఏయే ఫ్లోర్లలో ఏయే నియోజకవర్గ కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేశారు ? ఏజెంట్లు ఎవరికి ఎక్కడ రిపోర్ట్ చేయాలి, ఫుడ్ కోర్టు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాలన్నీ తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బంది కూడా సహకారం అందిస్తారన్నారు. కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరూ సహకరించి ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్ పూర్తి చేసి విధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంతా కూడా ఎన్నికల సాధారణ/ కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు.. లోపలికి వచ్చిన కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు బయటికి వెళ్ళడానికి అనుమతి లేదన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని.. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. గతంలో నేర నేపత్యం ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులకు వారి ప్రవర్తనను అనుసరించి.. 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు ముందస్తు బైండోవర్ కేసులు, జిల్లా బహిష్కరణ, గృహ నిర్బంధం వంటి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే ఎగ్జిట్ పోల్స్ ప్రకటనలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటించాలని, ఎలాంటి అత్యుత్సాహం ప్రదర్శించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ కోర్టు పరిసర ప్రాంతాలు పరిశుద్ధంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రక్రి య నిరంతరాయంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీవో రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మూడంచెల భద్రతతో కౌంటింగ్ ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌తో కలిసి.. కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పటిష్టమైన భద్రతా బలగాల మధ్య.. కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శనివారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగర కమిషన్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. కౌంటింగ్ కేంద్రంలో ఏయే ఫ్లోర్లలో ఏయే నియోజకవర్గ కౌంటింగ్ టేబుళ్లు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాల ఏర్పాటు స్థలాలను, సూచిక బోర్డులు ఏర్పాటు, కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు తదితరాలను పరిశీలించి.. సంబంధిత నోడల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా సెటప్ చేయడం జరిగిందన్నారు. ఏ చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, కడప రిటర్నింగ్ అధికారి మధుసూదన్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న సుండుపల్లె రోడ్లు..పట్టించుకోని యంత్రాంగం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి రోడ్డు చెరువును తలపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద గల ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షం వస్తే చాలు రోడ్డు చెరువును తలపిస్తోంది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా కాలంగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు నాయకులు పదేపదే చెబుతున్నప్పటికీ ప్రయోజనం లేదు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వ్యర్థ నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో దుర్గంధం తాండవిస్తోంది. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వదిలి మండలంలో ఉన్న పారిశుద్ధి సమస్యలపై కనీస దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాల ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కొనియాడారు. విశ్వవిద్యాలయానికి 2022 జూన్ 18వ తేదీన డిప్యూటేషన్ ప్రవేశించిన డీఈ రాజశేఖర్ రెడ్డి తన మాతృ సంస్థ అయిన నీటిపారుదల శాఖకు వెళుతున్న సందర్భంగా విశ్వవిద్యాలయం తరఫున శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సిలర్ చింతా సుధాకర్ మాట్లాడుతూ రాజ శేఖర్ రెడ్డి రెండేళ్ల కాలంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేశారన్నారు. విశ్వవిద్యాలయానికి న్యాప్ ఏ గ్రేడ్ సందర్భంగా రహదారులు, నూతన పరిపాలనా భవనం వినియోగానికి అనుగుణంగా మార్పులు, సే నెట్ హాల్ అందుబాటులోకి తీసుకురావడం, వసతి గృహాలు, గెస్ట్ హౌస్ ఆధునికీకరణ పనులు చేసి ప్రగతికి తోడ్పడ్డారన్నారు. విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వంటి నిర్మాణాలు ఆకర్షణీయంగా తయారు చేయించారని రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ రామచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆది -సుధీర్‌ల మధ్య హోరహోరి పోరు.?

(మొదటి పేజీ తరువాయి)

విభేదాలను మరింత పెంచుకున్నారు. మా నాయకునికే విలువ లేకుంటే మాకెక్కడిది అంటూ మొత్తం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గం ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆది ఆధ్వర్యంలో కూటమిలో భారీ స్థాయిలో చేరారు.అటు పాత దేవగుడి వర్గం మొత్తం కూటమిలోకి జంప్ అయింది. ఇక కొండాపురం మండలంలో ముంపు బాధితుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఎమ్మెల్యే వ్యవహారించడంతో కొండాపురం మండలంలో కూటమికి భారీ మెజారిటీ వస్తోందని కూటమి నేతలు ధీమాగా వున్నారు.మైలవరంలో నిర్మాణంలో వున్నా టెక్స్ టైల్ పార్క్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే విస్మరించడం, వద్దిరాల సమీపంలో ఎసిసి పరిశ్రమను ముందుకు తీసుకెళ్లకపోవడం వంటి కారణాలతో ఆ రెండు మండలాలతో పాటు మరి కొన్ని మండలాలలో వైసీపీకి భారీ మెజారిటీ తగ్గుతుందని వైసీపీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే దూకుడుగా చేయలేదనే విమర్శలు వున్నాయి. దింతో మెజారిటీ స్వల్పంగా వున్నా గెలుస్తామనే ధీమా తో ఎమ్మెల్యే వున్నారు.

ఆది అభివృద్దే గెలిపిస్తుందా?

కూటమి తరపున పోటీలో వున్నా మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి కమలం తరపున పోటీలో వున్న గతంలో నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని ధీమాగా వున్నారు. రామసుబ్బారెడ్డి వర్గాన్ని మొత్తం తనవైపు తిప్పుకోవడంలో ఆది సఫలీకృతం అయ్యాడని చెప్పవచ్చు. అంతేకాకుండా ఎమ్మెల్యే పై అసంతృప్తి గా వున్నా నేతలను సైతం తనకు ఓటు వేసేలా ప్రణాళిక బద్దంగా వ్యవహారించడాని సమాచారం. దింతో ఆది కూడా భారీ మెజారిటీ రాకున్నా స్వల్ప మెజారిటీ తో గెలుపు ఖాయం అని తన అనుచరులకు చెబుతున్నారు.

గెలుపు పై ఎవరి లెక్కలు వారివే!

జమ్మలమడుగు నియోజకవర్గంలో జమ్మలమడుగు, యర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం, మైలవరం, పెద్దముడియం మొత్తం ఆరు మండలాలు వున్నాయి.వాటిలో కూటమి నేతలు కొండాపురం, మైలవరం, జమ్మలమడుగు రూరల్ ప్రాంతాలలో మాకు మెజారిటీ వస్తోందని యర్రగుంట్ల, ముద్దనూరు, జమ్మలమడుగు టౌన్ లలో వైసీపీ ఓట్లను సరి చేస్తుందని కానీ పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో 1500-2000 ఓట్లతో గెలుస్తామని కూటమి నేతలు బహిరంగా చెబుతూ బెట్టింగ్‌లకు సిద్ధం అంటున్నారు. అంతేకాకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో వున్నా అల్లే ప్రభావతి గతంలో వైసీపీలో వున్నారని అల్లేకు కూడా వైసీపీ ఓట్లు పడటంతో ఓట్లు చీలడం ఖాయం అని అందువల్ల ఆది గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరో వైపు వైసీపీ నేతలు సైతం వారి లెక్కలు వారు చెబుతున్నారు.ఇక వైసీపీ నేతలైతే కొండాపురం మండలంలో టీడీపీ కి మెజారిటీ వచ్చిన మిగిలిన జమ్మలమడుగు, పెద్దముడియం, ముద్దనూరు, యర్రగుంట్ల లలో మండలానికి ఒక వెయ్యి మెజారిటీ వచ్చిన 4000-5000 వరకు రావచ్చని దింతో సుధీర్ రెడ్డి మళ్ళీ ఎమ్మెల్యే గా గెలుస్తాడని వ్యాఖ్యానిస్తున్నారు.

అల్లేను ఓటర్లు కరుణించేనా?

స్వతంత్ర అభ్యర్థి గా పోటీలో వున్నా అల్లే ప్రజా సేవే తన లక్ష్యం అని ప్రకటించారు. ఎన్నికల ప్రచారములో ఎక్కడ కూడా ఎవరిని విమర్శించలేదు. కానీ 24 సంవత్సరాలనుండి రాజకీయలలో ఎందరికో ఎంతో సహాయసహకారాలు అందించానని తన ఊపిరి ఉన్ననాళ్ళు ప్రజాసేవలో ఉంటానని ప్రకటించారు. గెలుపా ఓటమా అన్న విషయం కాదనిప్రజలకు ఎక్కువ సహాయం చేయడమే తన లక్ష్యం అని వ్యాఖ్యనిస్తున్నారు . నియోజకవర్గం ఓటర్లకు అల్లే సుపరిచితమైనప్పటి ఓటర్లు అల్లేని కరుణించారో లేదో తెలియాలి అంటే కౌంటింగ్ వరకు ఆగాల్సిందే . ఏది ఏమైనప్పటికి ఎవరు విజేతలో ఎవరు పరాజతులో తెలియాలి అంటే ఎగ్జిట్ పోల్స్ సర్వే ఫలితాలు వచ్చినప్పటికి కౌంటింగ్ వరకు ఉత్కంట కు తెరపడేలా లేదు మరి.

ఒకటో తేదీ నుండి ఆరో తేదీ వరకు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంక్షలు అమలు

అట్లూరు ఎస్సై కేసిరాజు హెచ్చరిక

విశాలాంధ్ర- అట్లూరు : ఒకటో తేదీ నుండి ఆరో తేదీ వరకు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంక్షలు అమలు చేస్తామని అట్లూరు ఎస్సై కేసిరాజు హెచ్చరించారు. కౌంటింగ్ సమయంలో ఎక్కడ కూడా గుంపులుగా ఉండరాదని ముఖ్యంగా కిరాణా దుకాణాలు టీ బంకులు హెూటల్స్ దగ్గర మీ అవసరాలు తీర్చుకొని వెంటనే ఇళ్లకు వెళ్లాలని దుకాణదారులు కూడా వారి వద్ద ఉంచుకోకుండా పంపించవలెనని అట్లూరు ఎస్సై కేసిరాజు పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే ఊరేగింపులు గాని మైక్ పరిమిషన్ కానీ మైకులు పట్టుకోవడం కానీ మొదలగు వాటికి అనుమతులు లేవన్నారు. జూన్ ఆరో తేదీ వరకు జిల్లా మొత్తం కర్ఫ్యూలో ఉంటుందన్నారు. కనుక ఆరు రోజులు కూడా బయటికి వస్తే కేకలు వేయడం కానీ ఫైర్ కాకర్స్ తేల్చడం కానీ చేయరాదని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం మనీ అన్నారు. ఏ చిన్న సమస్య జోలికి వెళ్లిన నాన్ బెయిల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ఈ వారం రోజులు సమన్వయం పాటించాలని పోలీస్ వారికి సహకరించవలసిందిగా ఎస్సై కోరారు.

కమలాపురం, ప్రొద్దుటూరు సబ్ జైలు పరిశీలన

విశాలాంధ్ర-కడప : గౌరవ జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు "కమలాపురం సబ్ జైలును ప్రొద్దుటూరు సబ్ జైలును శనివారం విజిట్ చేశారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మరియు ప్రొద్దుటూరు సబ్ జైల్ సూపర్ సూపరింటెండెంట్‌లు, ఖైదీలు పాల్గొన్నారు.

రాజంపేటలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను ఆకుల వీధిలో ఉన్నటువంటి సత్తెమ్మ బండ ఆంజనేయస్వామి ఆలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయాల ప్రధానార్చకులు వేకువ జాము నుంచే ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదిర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం సమయంలో తీర్థ అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు ,ఆకు పూజ, వడమాల పూజ తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం మహిళలంతా కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.అనంతరం భక్తులందరికీ అల్పాహార అన్నప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తనయుడు పోలా సాయి వైభవ్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వహకులు వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన ఆంజనేయ స్వామి ఆలయంలో, మన్నూరు ఆంజనేయస్వామి ఆలయం, పోలి చెరువు కట్ట మీద ఉన్నటువంటి ఆంజనేయ స్వామి ఆలయం, గుండ్లూరు సాయిబాబా ఆలయంలోని ఆంజనేయస్వామి ఆలయం, రేణింతల ఆంజనేయస్వామి ఆలయం, ఊటుకూరు భువనగిరి పల్లె ,తాళ్లపాక, ఆకేపాడు తదితర గ్రామాల్లో ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమజయంతి వేడుకలను ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఐకమత్యంతో ఆంజనేయస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఈ వేడుకల్లో సత్తెమ్మ బండ ఆంజనేయస్వామి ఆలయ నిర్వహకులు సురేష్, రఘు సాయి, సుభాష్, లోకేష్, కిషోర్, అల్తాఫ్, అంకయ్య, ఎద్దుల చైతన్య, లోకి తదితరులు పాల్గొన్నారు.

నగలు దొంగిలించిన దొంగ అరెస్ట్

19 తులాలు బంగారు నగలు స్వాధీనం:రూరల్ సీఐ విక్రమసింహ

విశాలాంధ్ర - బద్వేలు : ఇటీవల ఐదు రోజుల క్రితం బద్వేల్ మండలం బైనపల్లెలో ఇంటికి తాళం వేసి ఆరు బయట నిద్రిస్తుండగా ఇంటిలో చొరబడి బంగారు నగలను దొంగిలించిన దొంగను అరెస్టు చేసినట్లు శనివారం రూరల్ రూరల్ సీఐ విక్రమ సింహ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. పూర్వాపారాలు లోకి వెళ్ళగా గత నెల 26 /27 తేదీనాడు బద్వేల్ మండలం బైనపల్లె గ్రామానికి చెందిన బసిరెడ్డి వసుంధర భర్త వెంకట రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ఆరు బయట నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకు పాల్పడి బంగారు నగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత ఐదు రోజుల నుండి కేసు దర్యాప్తులో భాగంగా బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీవీ విక్రమ సింహ పర్యవేక్షణలో బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ తమ సిబ్బందితో ప్రత్యేక టీముగా ఏర్పడి చాకచక్యంగా దొంగతనము జరిగిన ఐదు రోజులలోనే ముద్దాయిని అరెస్టు చేసి చోరీ కాబడిన సుమారు 19 తులాల(195 గ్రాము లు) బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయి అట్లూరు మండలం చలం గారి పల్లెకు చెందిన గుమ్మల వెంకటసుబ్బయ్య, అతని అనుచరుడు రవికుమార్ తో కలిసి చోరీకి పాల్పడినట్టు ముద్దాయి తెలిపాడని తెలియజేశారు. అరెస్టు కాబడిన ముద్దాయి గుమ్మల వెంకటసుబ్బయ్య పైన ఎర్రగుంట్ల, బద్వేలు రూరల్, అట్లూరు, మైదుకూరు, ప్రొద్దుటూరు రూరల్, కడప టూ టౌన్, కోయిలకుంట్ల, పోలీస్ స్టేషన్లలో ఒక్కో దొంగతనం కేసు, అలాగే బద్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్లో నాలుగు దొంగతనం కేసులు, పొద్దుటూరు టౌన్, లో మూడు, బద్వేల్ రూరల్, అట్లూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి, సంబేపల్లి, నందలూరు, స్టేషన్లో ఒక్కొక్క ఎర్రచందనము స్మగ్లింగ్ కేసు, మైదుకూరు, పోలీస్ స్టేషన్ లో రెండు ఎర్రచందనం కేసులు ఉన్నట్లు తెలియజేశారు, ఇతన పై గతంలో అటూరు పోలీస్ స్టేషన్ లో ఎర్రచందనం కేసు లో పీడీ యాక్ట్ పెట్టి ఉండగా తొమ్మిది నెలల పాటు సెంట్రల్ జైల్లో ఉండి బెయిల్ పై విడుదల అయినట్లు తెలియజేశారు, ఈ కేసులో తప్పించుకున్న వారిని త్వరలో పట్టుకుని అరెస్ట్ చేస్తామని తెలియజేశారు. ఈ కేసు చేదనలో అత్యంత చాకచక్యంగా పనిచేసిన బద్వేల్ రూరల్ సీఐ బి.వి. విక్రమ సింహ, ఎస్సై రవికుమార్, ఏ ఎస్ ఐ లు రాంభూపాల్ రెడ్డి, ఏపీ రాజశేఖర్ రెడ్డి. బీసీలు అమరేశ్వర్, మహమ్మద్ రఫీ, మరియు బ్రహ్మ, ఇతర సిబ్బందిని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అభినందించారు.

బౌద్ధ బిక్షువులచే ధమ్మ ప్రవచనం

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి వద్ద నున్న బుద్ధునికొండపై శుక్ర, శనివారాల్లో ధమ్మ పరివర్తన మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. తథాగతుడు గౌతమ బుద్ధుని 2568వ జయంతిని పురస్కరించుకొని మదనపల్లె బుద్ధ విహార మరియు బుద్ధ అంబేడ్కర్ సమాజ్ సంయుక్తంగా ఈ మహెూత్సవాలను నిర్వహించాయి. బుద్ధ అంబేడ్కర్ సమాజ్ (బాస్) వ్యవస్థాపకుడు ఉపాసక పి.టి.యం శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహెూత్సవాలకు బెంగళూరులోని మహాబోధి సొసైటీకి చెందిన 20 మంది బౌద్ధ బిక్షువులు హాజరై బుద్ధ పూజ, ధమ్మ ప్రవచనం చేశారు. ఈసందర్భంగా బౌద్ధ బిక్షువు భంతే జ్ఞానానంద మాట్లాడుతూ మనిషి కోర్కెలపై అదుపు కలిగి, నైతిక విలువలతో జీవించి, దుఃఖ రహిత సమాజాన్ని ఆవిష్కరించేందుకు ఉపయుక్తంగా ఉండే ఉన్నతమైన జీవన మార్గాన్ని తథాగతుడు గౌతమ బుద్ధుడు కనుగొన్నాడని, ఆ మార్గాన్నే బౌద్ధ ధమ్మంగా నేడు ప్రపంచమంతటా ఆచరిస్తున్నారని సవివరంగా తెలియజేశారు. ఆధునిక సమాజంలో ఎక్కువ మందిలో నైతిక విలువలు ధ్వంసమై, వారంతా హింసా ప్రవృత్తి వైపు వేగంగా కదులుతున్నారని, శీల భ్రష్టులై మానవత్వాన్ని మంటగలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక సమాజంలో మనిషి ఆధునికంగా నాగరిక జీవనం చేయడానికి బౌద్ధ జీవన విధానాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. ధమ్మ పరివర్తన మహెూత్సవాల కోసం ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో బుద్ధునికొండ దేదీప్యమానంగా ప్రకాశించింది. తథాగతుడు గౌతమ బుద్ధుని విగ్రహాలను, బోధి వృక్షమును వివిధ రకాల పుష్పములతో అలంకరించి పూజించారు. బిక్షువులు, ఉపాసకులు త్రిశరణ, పంచశీల పటించి, సమ్మాసం బుద్ధున్ని శరణు వేదుకున్నారు. ప్రత్యేకంగా

ఏర్పాటు చేసిన పల్లకిలో మోసుకుంటూ కొండపై తథాగతుని ప్రతిమను ఊరేగించారు. మొదటి రోజు శుక్రవారం బౌద్ధ బిక్షువులచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు శనివారం జరిగిన ఉపాసకుల సమావేశానికి బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి.ఎస్.ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, దళిత సంఘర్షణ సమితి కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేష్, కర్ణాటక జానపద అకాడమీ చైర్మన్ గొల్లహల్లి శివప్రసాద్, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, ఐ.ఆర్.ఎస్ అధికారిణి గౌతమి తదితరులు హాజరై బౌద్ధ జీవన విధానం యొక్క అవసరాన్ని, దాన్ని ప్రజలకు చేరువ చేసే మార్గాన్ని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలలో మదనపల్లె పుర ప్రముఖులు కంభం నాగభూషణరెడ్డి, మార్పురి శశిధర్ రావు లతోపాటు బౌద్ధ ఉపాసకులు చాట్ల బయన్న, నీరుగట్టి రమణ, కె.వి. రమణ, యు. గణపతి, పల్లం తాతయ్య, పి. శ్రీనివాసులు,ముత్యాల మోహన్, కె.వి. రత్నం, తలారి కృష్ణ, బురుజు చంద్ర, బైనేని సురేష్, డాక్టర్ సి. చంద్రయ్య, రాజేంద్రన్, నరసింహులు, సుమిత్ర రమణ, వై. గంగాధర్, బురుజు జనార్దన్ పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాల్లో కార్పొరేట్ సంస్థల సేవలు భేష్

జోస్ ఆలుకాస్ 100 రోజుల, సిఎస్ఆర్ డొనేషన్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే నవాజ్ బాషా.

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి జోసలుకాస్ జ్యువెలరీ బ్రాంచ్ నందు శనివారం వారి 100 రోజుల వేడుక మరియు సిఎస్ఆర్ డొనేషన్ చెక్కుల పంపిణీ. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే మొహమ్మద్ నవాజ్ భాష పాల్గొని చెక్కులను వివిధ ప్రభుత్వ పాఠశాల లకు అందజేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి జోస్ అలుకాస్ బంగారు ఆభరణాలు షాప్ మదనపల్లి లో ప్రారంభించి వంద రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక నిర్వహించ డం మరియు సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషయల్ రెస్పాన్స్ బులిటీ) క్రింద ప్రత్యేక చేయూత ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలు కేవలం వ్యాపారం కోసమే కాకుండా సి ఎస్ఆర్ క్రింద ప్రభుత్వ పాఠశాల లకు నిధులు కేటాయించడం అభినందించదగ్గ విషయమన్నారు.100 పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ డొనేషన్ ప్రోగ్రాం లో భాగంగా మదనపల్లి చుట్టుపక్కల గల జడ్పీహై స్కూల్స్ మరియు అనాథ ఆశ్రమానికి మొత్తం సుమారు 15 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కార్యక్రమంలో సంస్థ ఎండి జాన్ అలుకా , జోనల్ మేనేజర్ హస్సన్, షోరూమ్ మేనేజర్ అలెక్స్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ పి ఆర్ ఓ బాబు మాట్లాడుతూ మా షోరూం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి 60 వేల కొనుగోలుపై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా మరియు డైమండ్స్ పై 20 శతమానం డిస్కౌంట్, ప్లాటినం ఆభరణాల తరుగుపై 7%, ప్రతి కొనుగోలుపై గ్యారెంటీ గిఫ్ట్ ఇస్తున్నామని ఈ ఆఫర్ జూన్10వ తారీఖు వరకు ఉంటుందని కస్టమర్ లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు.

185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లు కట్ :జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్నికల పోలింగ్ విధుల్లో అలసత్వం వహించిన 185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది.. మే 12, 13 తేదీల్లో పోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించి ఎన్నికల ప్రక్రియ ఆలస్యానికి కారకులైన 185 మంది పోలింగ్ సిబ్బందికి ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 సెక్షన్ -134 ప్రకారం వారి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పుట్టిన రోజు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ తనయుడు చల్లా మహేష్ యాదవ్ హనుమత్ జయంతి సంధర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రయాణీకులు, నిరాశ్రయులు, యాచకులు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తాము నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, యే

కౌంటింగ్ రోజున సిబ్బంది కీలక పాత్ర పోషించాలి :రాజంపేట ఆర్వో టి. మోహన్ రావు

విశాలాంధ్ర -రాజంపేట: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈ నెల నాలుగో తేదీ రాయచోటి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కౌంటింగ్ లో మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు కీలకపాత్ర పోషించాలని రాజంపేట ఆర్వో టి. మోహన్‌రావు సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ స్వభావంలో రాజంపేట 125, కోడూరు 127, అసెంబ్లీ నియోజక వర్గాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజు పాటించవలసిన నిబంధనలు పై అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కౌంటింగ్ సిబ్బంది అయిన, మైక్రో అబ్జర్వర్లుగా నియమింపబడ్డారు. వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫలితాల రోజున పాటించవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మోహన్ రావు, రైల్వేకోడూరు రిటర్నింగ్ అధికారిణి మాట్లాడుతూ కౌంటింగ్ సమయం నందు కౌంటింగ్ సూపర్వైజర్, అసిస్టెంట్స్,మైక్రో అబ్జర్వర్ లు ఇలాంటి అపోహలకు తావివ్వకుండా పకడ్బందీగా ఎన్నికల ఫలితాల విధులను నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్ ' కీరోల్ ' లాగా వ్యవహరించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అందరూ కూడా అరగంట ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.సునాద రెడ్డి, శివ, ఈశ్వర్‌రెడ్డిపాల్గొన్నారు.

ప్రశాంతమైన కడపలో గృహనిర్బంధాలు, బహిష్కరణలు దారుణం

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి ఆవేదన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఎన్నడు గృహ నిర్బంధాలు ఘర్షణలు లేవని, ఈ ఎన్నికల్లో పోలీసులు అత్యుత్సాహం చూడం దారుణమని టిడిపి పోలిసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం శ్రీనివాసరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే తమ్ముడు అహమద్ బాష నోటికి వచ్చినట్లు బూతు పదాలు మాట్లాడి, దాడి చేసినప్పుడే జిల్లా బహిష్కరణ చేసి ఉంటే కడపలో ఘర్షణ వాతావరణం ఉండేది కాదని పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఘర్షణలకు ఎమ్మెల్యే అంజాద్ బాషా ఆయన తమ్ముడు అహ్మద్ బాషా అల్లుడు కారణమని చెప్పారు. ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు ఒకే ఇంట్లో ఉంటూ ఒకరు వైసీపీ ఎమ్మెల్యేగా, మరొకరు ఇండిపెండెంట్ గా పోటీ చేయడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి వారికి పాసులు ఇవ్వడం సరి కాదని చెప్పారు. ఎన్నికల రోజు పోలీసులు తీసుకోవలసిన జాగ్రత్తలు విస్మరించి కౌంటింగ్ రోజు హడావిడి చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గృహనిర్బంధాలు, జిల్లా బహిష్కరణలు కొత్తగా చూస్తున్నామని పేర్కొన్నారు. అన్ని పార్టీలను కలెక్టర్, ఎస్పీ సమానంగా చూడాలని కోరారు. టిడిపి వారిని మాత్రమే గృహనిర్బంధం, జిల్లా బహిష్కరణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రూల్స్ లేవు అని మాట్లాడిన సజ్జలపై ఎలక్షన్ కమిషన్ కేసు పెట్టిందని తెలిపారు. ఇప్పటికీ వైసీపీ నాయకులకు వత్తాసు పలికే పోలీసులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇలాంటి వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్ స్కూటర్లు కాల్చారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి కడపలో లేదన్నారు. పోలీస్ 30 యాక్ట్, 144 సెక్షన్, బహిష్కరణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, జయరాం, రామ ప్రసాద్, రామాంజి, సునీత పాల్గొన్నారు.

బ్రౌన్ గ్రంథాలయానికి లంకిపల్లె కన్నయ్య నాయుడు 500 పుస్తకాల బహూకరణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : తిరుపతి నగరానికి చెందిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్, ప్రముఖ కథా నవల రచయిత డా. లంకిపల్లె కన్నయ్య నాయుడు తన భార్య సరస్వతితో కలసి శనివారం న్యూ బాలాజీ కాలనీలోని తన స్వగృహంలో 500 పుస్తకాలను (300 తెలుగు పుస్తకాలు 200 ఇంగ్లీషు పుస్తకాలు) సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ డా.లంకిపల్లె కన్నయ్య నాయుడు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో బతుకుబాట, తొలకరి వానకు తడిసిన గుండె, జీవనం, తొలిసంధ్య, వ్యాయ దివాకరుడు, కవితా మంజరి, పినలగర్ర, చేరా అభినందన సంచిక, ఆరని దీపాలు (మహనీయుల జీవనరేఖలు), నెమలికన్ను, కలకత్తాకి దగ్గరలో, ప్రజాబంధు పాటూరి రాజగోపాల నాయుడు, బతుకు పుస్తకం, వ్యవసాయరంగము-కనీస మద్దతు ధరలు, అగ్రికల్చరల్ గ్రోత్ అండ్ పొటెన్షియల్ ఇన్ ఆంధ్రప్రదేశ్, అగ్రికల్చరల్ ప్రొడక్టివిటీ ఇన్ ఆంధ్రప్రదేశ్, సమ్ యాస్పెక్ట్స్ ఆఫ్ ఎర్రర్స్ ఇన్ వేరియబుల్స్ లీనియర్ మోడల్, ఇండస్ట్రియల్ గ్రోత్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మొదలైన 8 ఎకనామెట్రిక్స్ సిద్ధాంత గ్రంథాలు, ట్రియల్ ఆన్ జస్ట్ ప్రైస్ పాలసీ, పీజంట్ ఎకనామీ సమ్ కాంట్రిబ్యూషన్స్ ఆఫ్ ఎన్.జి.రంగ, ఇండియన్ ఫెమైన్ కమీషన్ (1898), ఇండియన్ ఫెమైన్ కమీషన్ (1901), హాట్, ఫ్లాట్ అండ్ క్రౌడెడ్ తదితర గ్రంథాలున్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన డా? లంకిపల్లె కన్నయ్య నాయుడును యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య అభినందించారు.

శ్రీ ఆంజనేయ స్వామికి సుగవాసి ప్రసాద్ బాబు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : హనుమజ్జయంతి సందర్భంగా శనివారం మర్రిచెట్టు దగ్గర చిన్న గొల్లపల్లి క్రాస్ శ్రీ అభయాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,చప్పిడి రమేష్ నాయుడు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏపీజీబీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప వారు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 19వ వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం ను గ్రామీణ ప్రాంతీయ కార్యాలయం హెడ్ ఆఫీసు వారు చుట్టుపక్కల శాఖల సిబ్బంది సమ్యక్తంగా పాల్గొన్నారు. గ్రామీణ బ్యాంక్ చైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వ్యాపార నిర్వహణలో దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంకులకెల్ల ప్రగతి పథంలో ఉన్నది. డిపాజిట్లు, రుణాలు కలిపి 46350 కోట్లు వ్యాపారాన్ని అదిగమించింది. లాభార్జనలో నెంబర్ వన్ స్థానంలో నుంటూ స్వయం ప్రతిపత్తి తో నిలబడినది ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అని తెలిపారు.ప్రతి సిబ్బంది, ఖాతాదారులు రక్త దానం చేయయవల నని కోరినారు. 70 సార్లకు పైగా రక్తదానం చేసిన శివ శంకర్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీని ప్రశంసించినారు. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రసాద్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు చాలా ఉన్నతంగా ఉంటూ రక్త న్ని అవసరం ఐన వారికి అందుబాటులో ఉంచు తున్నదని తెలిపారు. ఒకరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలు నిలుపవచ్చని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేకధికారి జి.శివశంకర్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు గురుంచి వివరించారు. ప్రకృతి వైపరీత్యా లలో పలు రకాలుగా బాధితులను ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, సైలేంద్ర నాథ్ మాజి ఏపీజీబీ రీజనల్ మేనేజర్ డాక్టర్ కుమారి యశస్వి రెడ్డి-మెడికల్ ఆఫీసర్ అక్కిశెట్టి సురేష్, మేనేజర్, శ్రీనివాస్ రెడ్డి మేనేజర్, ప్రణీత్ రెడ్డి మేనేజర్, పలువురు యూనియన్ నాయకులు, బూచి పల్లి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ : జేడిఏ చంద్ర నాయక్

సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని సుండుపల్లె 2 రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జె డి ఏ చంద్ర నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. వేరుశనగ విత్తన కాయలు తీసుకున్న ప్రతి ఒక్క రైతు కూడా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. లేనియెడల విత్తనం ధర తిరిగి చెల్లించాలి.ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారని తెలియపరిచారు.రైతు భరోసా కేంద్రం సిబ్బంది వేరుశనగ విత్తనాల నాణ్యతను పరిశీలించి బాగుంటేనే దించుకోవాలని, లేనియెడల వెనక్కు పంపాలని ఆర్బికే సిబ్బంది వారికి సూచించడం జరిగినది. అధికారులు ఎటువంటి అలసత్వం వహించినా కూడా వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అయ్యిన చంద్ర నాయక్ తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా,టెక్నికల్ ఏవో రమేష్ రాజు,ఆర్ బి కే సిబ్బంది మల్లికార్జున,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ధైర్యానికి సహసానికి ప్రతిరూపం హనుమంతుడు - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : హనుమంతుడు ధైర్యానికి సాహసానికి పరాక్రమణానికి భక్తికి నమ్మకానికి ప్రతిరూపం అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. శనివారం హనుమంతుని జయంతి సందర్భంగా ఎస్ కొత్తపల్లిలోని భక్త ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. హనుమంతుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు.జైశ్రీరామ, జైఆంజనేయ కీర్తనలతో ఆలయాలు మారు మ్రోగిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రేతా యుగంలో వైశాఖ బహుళ దశమి రోజు వాయుదేవుని అంశంతో అంజనాదేవి, కేసరి అను వానర పుణ్య దంపతులకు హనుమంతుడు జన్మించాడన్నారు.సూర్య భగవానుని వద్ద విద్యను, నారదుని వద్ద సంగీత విద్యను నేర్చుకున్నారన్నారు. హనుమంతుడు లేనిచో రామాయణమే లేదన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఉప సర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాం సాహెబ్,ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ అంబటి హరి కిషోర్, దామర్ల సిద్దయ్య, తనయుడు గణేష్, స్థానిక నాయకులు యామల రాజయ్య,వి సుబ్రమణ్యం, ఎం.చంద్రశేఖర్,పి విజయ్, ఆర్ రెడ్డెయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌కి అవగాహన పరమౌషధం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయము కడప నందు వేసవి బాలల వినోదం కార్యక్రమంలో భాగంగా సర్ సి. వి. రామన్ సైన్స్ క్లబ్, కడప డివిజన్ అధ్యక్షులు, ఆర్. శ్రీనివాసులు రెడ్డి శనివారం విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని తాను రూపొందించిన చాయ చిత్రాల ద్వారా వివరించారు. నేడు జీవనశైలిలో మార్పుల కారణంగా అన్ని వయసుల వారికి, శరీరంలో ఏ అవయవానికైనా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని, నేటి అత్యాధునిక పరీక్షలు క్యాన్సర్ ప్రాథమిక దశలోనే గుర్తిస్తున్నాయని మెరుగైన వైద్య చికిత్స పద్ధతులతో క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ కణాలను శరీరంలో సమూలంగా నిర్మూలించవచ్చని, ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో తగు మార్పులు చేసుకుని, సాంప్రదాయక ఆహారపు అలవాట్లు, సరియైన నిద్ర, ప్రాణాయామము, ధ్యానము అవలంబించి, మానసిక ప్రశాంతతతో క్యాన్సర్ దరిచేరనీయకుండా జీవించవచ్చని తన ఛాయాచిత్రముల ద్వారా వివరించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సమీర్ భాష, విద్యార్థులకు మ్యాజిక్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్, సుబ్రమణ్యం, సిబ్బంది సుబ్బమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న గ్రామాల వారీగా ఘనం గా హనుమాన్ జయంతి వేడు కలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘణంగా నిర్వహించారు. అందులో భాగంగానే భక్తులు ఉదయం నుండి బ్రహ్మంగారి ఆలయం సమీపంలో నివాసం సమీపంలో ఉన్న పాతూరు ఆంజనేయ స్వామి ఆలయంలో, పోలేరమ్మ గుడి సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాలలో కూడ వాడవాడలో సీతారాముల స్వామి ఆలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎమ్మెల్యే తాలూకా అంటూ వెలసిన స్టిక్కర్లు.!



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుతం ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కూటమి పక్షాన బీజేపీ అభ్యర్థిగా చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, వైసీపీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి పోటీ పడ్డారు. అలాగే కమలాపురం నియోజకవర్గం నుండి వైసీపీ పక్షాన సిట్టింగ్ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ నుండి పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పోటీలో ఉన్నారు. జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, కమలాపురం టీడీపీ అభ్యర్థి చైతన్యరెడ్డి ఆయా నియోజక వర్గాల్లో వారి అభిమానులు, కార్యకర్తలు జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తాలూకా, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి తాలూకా అం టూ ముద్రించిన స్టిక్కర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. స్టిక్కర్ల ముద్రణకు కూటమి శ్రేణులు పోటీలు పడుతుండడంతో ముద్రణ కేంద్రాలు కూటమి శ్రేణులతో కిటకిట లాడుతున్నాయి.తమకు సమయం లేదని స్టిక్కర్ల ముద్రణకు రెండు మూడు రోజులు గడువు కావాలంటూ కేంద్రాల నిర్వాహకులు కూటమి శ్రేణులకు చెబుతుండడం గమనార్హం. ఏది ఏమైనా ఎమ్మెల్యేల తాలూకాలంటూ ముద్రిం చిన స్టిక్కర్లు చర్చనీయాంశంగా మారాయి.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అంజనీ పుత్రునికి విశేష పూజలు



విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం పెద్దూ రు బ్రాహ్మణవీధిలో వెలసిన క్షేత్రపాలకుడు దక్షిణ ముఖ శ్రీ ఆంజ నేయ స్వామి ఆలయం లో శనివారం హను మాన్ జయంతి వేడుక లను ఘనంగా నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ ఆచార్యుల ఆధ్వర్యంలో అంజనీ పుత్రునికి అభిషే కాలు, తమల పాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలవ్యాప్తంగా ఆంజనేయ స్వామి ఆలయాలు జై హను మాన్ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.స్వామి వారికి ఫలాలు, పుష్పాలు సమర్పించి వాయు పుత్రుడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు శనివారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విధ్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిటైర్డ్ వైమానిక దళ ఏఈ వెంకటకొండయ్య డ్రాయింగ్ మాస్టర్ సుభాష్ హాజరై పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా డ్రాయింగ్ మాస్టర్ సుభాష్ వ్యవహరించారు. ఈ పోటీలలో 18మంది విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నిర్మళ జ్యోతి, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్ ఖాన్ సారమ్మలు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం హనుమాన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయాన్నే ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ఆలయాల్లో చేరుకొని స్వామివారికి ఆకు పూజ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాలలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డిగారిపల్లెలో హనుమంతునికి నిర్వహించిన అభిషేకం,ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డిలు పూజలు నిర్వహించారు.

హనుమాన్‌కు ప్రత్యేక పూజలు అన్నదానం

విశాలాంధ్ర-సుండుపల్లె : శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా చిన్నగొల్లపల్లి పంచాయతీ మర్రిచెట్టు సమీపంలో వెలుస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో సర్పంచ్ రామా జయచంద్ర,తో పాటు చిన్న గొల్ల పల్లి పంచాయతీలోని గ్రామ ప్రజలు ప్రతి ఏటా తిరణాల మహో త్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.అయితే ఈ ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల పోలీసుల సూచనల మేరకు వచ్చే వారానికి తిరుణాలను వాయిదా వేసుకున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బిఎల్ నరసింహారెడ్డి,శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రనాయక్, శివారెడ్డి,రాజు,లు ప్రత్యేక పూజలు చేసారు.

పోస్టల్ బ్యాలెట్‌పై కోర్టుకు వెళ్లడం సిగ్గుచేటు :నల్లారి

విశాలాంధ్ర– పీలేరు: ఓడిపోతారన్న భయంతోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వైసీపీ నాయకులు కుట్రలు,కుతంత్రాలు మొదలు పెట్టారని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎన్డీయే కూటమి అభ్యర్థులకు స్వచ్ఛందంగా ఓట్లు వేసి మార్పుకోరుకొంటున్నారని అన్నారు. ఓడి పోతారన్న భయంతో రకరకాలుగా కుట్రలు పన్నుతో ఎన్నికల అధికారుల సీల్, సంతకం లేకపోయినా చెల్లుతుందని ఎలక్షన్ కమీషన్ తెల్పిందని అన్నారు.ఎన్నికల కమీషన్ కు వ్యతిరేకంగా వైసీపీ నాయకులు కోర్టుకు వెళ్లడం సిగ్గు చేటని కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకులపై విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో వైసీపీ నాయకులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాటు పడుతున్నారని, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించి 150సీట్లు గెలవడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయి:కాంగ్రెస్

విశాలాంధ్ర– మదనపల్లి : దేశానికి మళ్ళీ మంచి రోజులు మరో మూడు రోజులలో రాబోతున్నాయని, చీకటి రోజులు కనుమరుగై కొత్త పాలన వస్తుందనే ఆశాభావాన్ని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వ్యక్తం చేశారు. ఈనెల 4 వ తేది దేశ ప్రధానమంత్రి ఎవరూ అనేది స్పష్టంగా తెలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే ధీమాను వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.కె బాషా, మీనాకుమారి, సోమశేఖర్, సమీర్, అన్వర్, మహబూబ్ పీర్, మొహమ్మద్ అలీ, అల్లాబక్ష్, ఖాసీం, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు, మస్తాన్, షాజహాన్ బాషా, సయ్యద్, సోనూ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మారిన పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా వున్నాయని పేర్కొన్నారు. అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ తోసహా దాని మిత్ర పక్షాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అన్నారు. నేటి సాయంత్రం వెలువడే ఎగ్జిట్ పోల్స్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయని అన్నారు. చీకటి రోజులు వెళ్ళి వెలుగులు విరజిమ్మే రోజు వస్తాయని, రాహుల్ గాంధీనే ప్రధానమంత్రి చేసుకోవాలని ప్రజలలో అత్యధికులు మద్దతుగా నిలబడ్డారని అన్నారు. 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, పాలించే నైతికత లేదని ప్రజలు గుర్తించారని అన్నారు. రాహుల్ గాంధీ పైన నమ్మకం, విశ్వాసం వ్యక్తం చేస్తూ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని, ఈడిలు, దోపిడీలు లేని నిష్పక్షపాత పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీల ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టపడ్డారని వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

దామోదర్ రెడ్డికి నివాళులర్పించిన నల్లారి

విశాలాంధ్ర–పీలేరు: కొద్దిరోజులుగా ఆరోగ్యం సహకరించక అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ టీడీపీ నేత పుట్టా రాజశేఖర్ రెడ్డి అన్న పుట్టా దామోదర్ రెడ్డి మృతు దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించిన,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.ఆయన శనివారం కాకులారం పల్లి చేరుకొని దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యుల్నిపుట్టా రాజశేఖర్ రెడ్డిని పరామర్శించారు.కిషోర్ కుమార్ రెడ్డి రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున చేరుకొని దామోదర్ రెడ్డి మృతి బాధాకరం అంటూ కొనియాడారు.

కౌంటింగ్ ప్రక్రియ గురించి శిక్షణ: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర– పీలేరు: సాధారణ ఎన్నికల కౌంటింగ్ గురించి శిక్షణ కార్యక్రమన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ ఆధ్వర్యంలో పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ నేపథ్యంలో 163–పీలేరు నియోజకవర్గమునకు సంబందించి రిటర్నింగ్ అధికారి కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం, నందు సాధారణ ఎన్నికలు– 2024 కౌంటింగ్ ప్రక్రియ గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు కౌంటింగ్ ఏజంట్లు ఏర్పాటు చేయడం గురించి మరియు వారు కౌంటింగ్ హాలు యందు వ్యవహరించాల్సిన విధానం గురించి, కౌంటింగ్ ప్రక్రియ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇందులో అభ్యర్థులతో పాటు వారి ఏజంట్లు పాల్గొన్నారు. ఇందులో పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాల తహసీల్దార్లు పాల్గొనడం జరిగినది.

స్వీపర్లను అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు,స్వీపర్లు

విశాలాంధ్ర–మదనపల్లె: మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుధ్య పనులు చేస్తున్న స్వీపర్లను అసభ్య పదజాలంతో మాట్లాడి అవమానపరిచిన బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ నాయకులు మురళి ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముబారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు. బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మదనపల్లి ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ వెంకటరమణ రెడ్డికి ఏఐటీయూసీ నాయకులు, స్వీపర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగలు రాత్రి అతి తక్కువ వేతనంతో బస్టాండ్ ను శుభ్రం చేస్తున్న స్వీపర్లను బస్టాండ్ మేనేజర్ చులకనగా చూస్తూ వారి పర్సనల్ విషయాలను మాట్లాడుతూ లీవులు అడిగితే మహిళలు అని చూడకుండా అసభ్య పదజాలంతో మాట్లాడి బస్టాండ్ లో ప్రజల ముందు అవమానం పరుస్తున్నాడని వారు ఆరోపించారు.గతంలో కూడా బస్టాండ్ మేనేజర్ రమణ ప్రవర్తన పై డిపో మేనేజర్ కు చెప్పడం జరిగిందని ఆయనలో ఏమాత్రం మార్పు రాలేదని తక్షణమే అతనిపై చట్టరీత్య చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్వీపర్లకు నెలలో నాలుగు లీవులు ఇవ్వాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి స్వీపర్లను ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ నాయకులు దేవా, ఏఐటీయూసీ నాయకులు మురళి బస్టాండ్ స్వీపర్లు పాల్గొన్నారు.

పొగాకు వాడకం యువత జీవితాల్లో మరక

:డాక్టర్:చంద్రశేఖర్ శేఖర్

విశాలాంధ్ర– పీలేరు : పిల్లలు మరియు యుక్త వయస్కులను ఆకర్షించే ప్రధాన ఉత్పత్తుల్లో నేడు పొగాకు వాటి ఉత్పత్తులు చోటు చేసుకోవడం విచారకరమని డాక్టర్.చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తపరిచారు. శుక్రవారం ముదుపుల వేములలో నిర్వహించిన ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చంద్రశేఖర్ వివరిస్తూ పొగాకు వాటి ఉత్పత్తులనుండీ యువతను మరియు భవిష్యత్తు తరాలను రక్షించే బాధ్యత అందరిదని,లేనిచో క్యాన్సర్,అధిక రక్తపోటు,పక్షవాతం, ఆస్తమా, మొదలగు నివారనే లేని వ్యాధులే కాకుండావ్యసనం,జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం, లాంటి సమస్యల తో జీవితాంతం బాధపడటం జరుగుతుందని తెలిపారు. ఆనందం ఉత్సాహం,లాంటి తాత్కాలి భావనతో పరిచయం అయిన.సిగరెట్,బీడీ,పాన్ పరాగ్,గుట్కాహన్స్ లాంటి పొగాకు ఉత్పత్తులు తక్షణమే అపాల్సిన అవసరం యువత పై ఉందని డాక్టర్ చంద్రశేఖర్ యువతకు హితవు పలికారు.కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,ఏ యన్ యం వసుందర,సి హెచ్ ఓ నాగముత్యం,ధరణి,రెడ్డి మోహన్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూప్‌లలో అసభ్యకరమైన

సందేశాలు పోస్ట్ చేయకండి: సీఐ

విశాలాంధ్ర– పీలేరు: సోషల్ మీడియా లేదా వాట్సాప్ గ్రూప్‌లలో అసభ్యకరమైన సందేశాలు పోస్ట్ చేయకండని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాటలాడుతు సమాజంలో శాంతి, సమరతని కాపాడటం మనందరి బాధ్యత అని సోషల్ మీడియా లేదా వాట్సాప్‌లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాలని.రాయచోటి ఎస్ డిపిఓ తెలిపారని పేర్కొన్నారు.ఎగ్జిట్ పోల్స్ తరువాత ఎటువంటి విద్వేషాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని ఒక్క క్లిక్‌తో కలకలం సృష్టించవద్దని మంచి సందేశాలు పంచుకుందామని .ఆలోచించి అడుగు, అనుమతించి బాధ్యత వహించుఅని తెలిపారు ప్రతి గ్రూప్ అడ్మిన్ సరైన సందేశాలు మాత్రమే పంచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు..నిబంధనలు పాటించమే బాధ్యత వహించమే ప్రతి గ్రూప్ అడ్మిన్ వారి గ్రూప్‌లో నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూసుకోవాలన్నారు..వివాదాస్పద విషయాలకు తావు లేకుండా, సమాజ హితం కోసం ముందుకు సాగాలని తెలిపారు.వివాదాస్పద విషయాలు లేదా తప్పుదారిపట్టించే సమాచారం పంపినవారిని గ్రూప్ నుండి వెంటనే తొలగించాలన్నారు.అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టవిరుద్ధం,పోస్ట్ ముందు వాస్తవం తెలుసుకోవాలని సూచించారు స్వేచ్ఛకు ఒక పరిమితి ఉంటుంది, అది సమాజ హితానికి అవరోధం కాకూడదు.ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా వేదికలను సమాజ సేవకు వినియోగించాలి. మీ మాటలు, మీ పోస్టులు – సమాజానికి ప్రభావం, సోషల్ మీడియాలో వాస్తవాలను పంచుతూ, మానవీయ విలువలను కాపాడండి.ఎవరైనా అటువంటి సందేశాలు, ఫోటోలు పంపిన యెడల గ్రూప్ అడ్మిన్స్ లదే పూర్తి భాధ్యత.అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని సీఐ మోహన్ రెడ్డి తెలిపారు.

పీలేరులో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర– పీలేరు: త్రైత సిద్ధాంతం– ప్రబోధసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక – నెల్లూరు కమిటీ అధ్యక్షుడుడి. సురమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు వేసవి సెలవుల సందర్భంగా మే 27 వ తేదీ నుండి, జూన్ 2 వ తేదీ వరకు ప్రచారం జరుగుతుందన్నారు. రెడ్డి వారి పల్లి, వేపుల బైల్లు, తుమ్మల గుంట పల్లి, కోపూట వారి పల్లే, రేగళ్ళు 5 గ్రామాల్లో త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగిందని తెలిపారు. భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయం నందు 16 వ శ్లోకము లో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి, 17 వ శ్లోకం లో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. అంటే జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధారానికం లో ముఖ్యమైనవి అని అర్థం దీని ఆధారంగా నే త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువు వ్రాశారు.ఒక సిద్ధాంతాన్ని ప్రతి పాదన చేసి శాస్త్ర బద్ధత తో కూడిన జ్ఞానం ను అందించారు. త్రిమత ఏకైక గురువు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులలి వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక– నెల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి.సురమౌళి,సోమశేఖర్, పీలేరు రామకృష్ణ ,సునీల్, జ్ఞానేశ్వర్, పద్మజ , సుమలత, పూర్ణిమ పాల్గొన్నారు.

ఘనంగా హనుమ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామదూత హనుమంతుడి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయాలల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని ప్రసన్న ఆంజనేయస్వామి, తూర్పు ఆంజనేయస్వామి తదితర ఆలయాలల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు వేకువ జామున నుంచే బారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

తొండూరులో..

తొండూరు మండల వ్యాప్తంగా శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, హెూమాలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఏదాది పొడవునా ఆపదల నుంచి గట్టెక్కించాలని, సకాలంలో వర్షాలు కురవాలని, ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని భక్తులు వేడుకున్నారు.

లింగాలలో.. లింగాల మండల వ్యాప్తంగా శనివారం

హనుమజ్జయంతి వేడుకలు ఘనం గా నిర్వహిం చారు. ఈ సందర్భంగా లింగాల పంచాయతీ పరిధిలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సదరు మండలంలోని లోపట్నూతల గ్రామానికి చెందిన కూరగాలయ బాలస్వామి సొంత ఖర్చులతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వేంపల్లెలో.. వేంపల్లె, చక్రాయపేట మండలాల్లో

శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలోని గండి క్షేత్రం శనివారం భక్తులతో పోటెత్తింది. హనుమజ్జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానికంగా కాకుండా సుదూర ప్రాంతాల నుంచిభక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు హెూమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో గండి క్షేత్రం కిటకిటలాడింది. ఈ వేడుకలను పురస్కరించుకొని స్వామివారి దర్శనం కోసం వేకువ జామున నుంచి భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఈవో ముకుంద రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

దివ్యాంగులు దైవసమానులు

విశాలాంధ్ర-పులివెందుల: దివ్యాంగులు దైమసమానులని బాహ్మణ సేవాసంఘం పూర్వఅధ్యక్షులు, విశ్రాంత టెలికం డివిజనల్ ఇంజనీర్ బివి. సుబ్బారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పర్వదినాలు , ఉత్సవాలలో సమాజంలో వెనుకబడ్డ అంగవికలురకు చేయూతనిచ్చేందుకు హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలో ఉన్న కొంత మంది నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించి చేయూత నందివ్వడం అభినందనీయమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింత మంది వికలాంగులకు సహాయసేవా కార్యక్రమాలు చేపట్టాలని పులివెందుల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సునీల్ కుమార్ శర్మ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, బ్రాహ్మణసేవాసంఘం అధ్యక్షులు సునీల్ కుమార్ , పూర్వఅధ్యక్షులు బివి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు శిరీష, నారాయణ మరియు వైభవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో 11వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని కనుములోపల్లి వద్ద వెలసిన శ్రీశ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవస్థానములో 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయస్వామి జన్మోత్సవము, వార్షికోత్సవ సందర్భంగా ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వాచానం, మూలవిరాట్ విగ్రహానికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, అలంకరణ, తీర్థప్రసాదాలు, 10.12 గంటలకు గణపతి హెూమం, నవగ్రహ హెూమం, మన్యుసూక్త హెూమం, పూర్ణాహుతి ని నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

రాయచోటి నియోజవర్గంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా శ్రీ ఆంజనేయ స్వామి జయంతి మహెూత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.నియోజకవర్గం వ్యాప్తంగా నున్న ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు సీత రామ లక్ష్మణ సమేత శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలు కు వేజువజము నుంచే భక్తులు పున్యస్థానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునెందుకు ఆలయాలకు పోటెత్తారు.ఆలయ అర్చకులు,కమిటి సభ్యుల అద్వర్యంలో స్వామి వారిని ప్రత్యేక అలంకరణగా గావించి హెూమాలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు.రాయచోటి పట్టణం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికీ ముద్దమామిడి పప్పు తో చేసిన అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.అదే విదంగా శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో భక్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చేల్లిన్చుకొన్న భక్తులకు భక్తులకు ఆలయ అర్చకులు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.పలు ఆలయాలలో దాతలు కమిటి అద్వర్యంలో అన్నదానం కార్యక్రమాలతో పాటు హనుమాన్ చాలిశా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.హనుమాన్ జయంతి రోజున భక్తి శ్రద్దలతో దర్శించుకున్న వారికీ ఎల్లవేళలా ఆంజనేయ స్వామి ఆస్సిసులు తో పాటు ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఇస్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల యొక్క ప్రగాడ నమ్మకం. అదే విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరసరాలు మారుమోగాయి.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : మండల కేంద్రమైన చెన్నూరులో శనివారం ఆంజనేయస్వామి ఆలయాల వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయస్వామి, బుడ్డాయపల్లి వద్ద వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయాలలో తెల్లవారు జామునుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలోని ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమంతుని ఉత్సవ విగ్రహానికి భక్తులు తమ స్వహస్తాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలో ని ఉత్సవ మూర్తులను సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. నెల్లూరు బృందం వారిచే కోలాటం ఎంతగానో ప్రజలను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను సమకూర్చారు.

హనుమంతుని సేవలో ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : హనుమంతుని జయంతి సందర్భంగా శనివారం ఉదయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి హనుమంతుని సేవలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అబిషేకాలు నిర్వహించారు. వేద పండితులచే ఆశీర్వాదం పొందారు.హుండీ లో కానుకలు వేసి భక్తిని చాటుకున్నారు.ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బెస్తపల్లి గ్రామంలో హనుమంతుని జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ శ్రీరాముణ్ణి యజమానిగా, సుగ్రీవుణ్ణిని మహారాజుగా ఇద్దరికీ సమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అద్భుత తెలివితేటలే శ్రీరామ, సుగ్రీవ మైత్రీని కలిచేలా చేసిందన్నారు.లంకలో రావణునికి నీతి వచినాలతో హిత బోధ చేశాడన్నారు.తాను ఎంత బలవంతుడైనప్పటికి అతి సాధారణంగా జీవించడం హనుమంతుడు నేర్పాడన్నారు.ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి,సాయి వికాస్ రెడ్డి,కట్టా గుండయ్యానాయుడు, తమెదపాటి తిరుపాలు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మహెంధర్ రెడ్డి,భార్గవ్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్లుకున్న హనుమాన్ నగర సంకీర్తన

విశాలాంధ్ర-వేంపల్లె: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వేంపల్లి వృశభాచాలేశ్వర స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ నగర సంకీర్తన కార్యక్రమం ఆకటుకుంది. కవి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రామ,లక్ష్మణ, సీత, హనుమంతుని వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, చిన్నారుల చేసిన కోలాటం నృత్యం అలరించింది.ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు వెంకటేష్, సత్యన్న రాంమోహన్, దొంతు వీరయ్య,దేరంగుల రామాంజనేయులు, కవి వరప్రసాద్ రావు , భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా,టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసులేటి వీరభద్ర ,ప్రసాద్ రెడ్డి, పవన్, హిందూ బంధువులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులు పిల్లలకు ఉపయోగకరం

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు గ్రంథాలయంలోశనివారం సమ్మర్ క్యాంపుకు 22 మంది విద్యార్థులు హాజరయ్యారు. పుస్తక పఠనం, నీతి కథలు చదివించారు. నృత్యం, క్యారమ్స్ వంటి పలు రకాల ఆటలు ఆడించారు. ఈ సమ్మర్ క్యాంపు పిల్లలకు చాలా ఉపయోగకరమైందని గ్రంథాలయాధికారి ఎం. సుధాకర్ తెలియజేశారు.

గ్రంథాలయంలో స్టోరీ రీడింగ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల:వేసవి శిక్షణా శిబిరాల నేపథ్యంలో స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు స్టోరీ రీడింగ్ జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

అందుబాటులోకి పాఠ్యపుస్తకాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సర్కార్ బడుల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి 43వేల పుస్తకాలు సరఫరా కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 50 శాతం మేర ప్రభుత్వం మండల కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు విద్యాశాఖాధికారులు జీఎల్‌వీఎస్ శివప్రసాద్, జి.వెంకటేశ్వర్లు తెలిపారు. మిగతా పుస్తకాలు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయని వీటన్నింటిని పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి పాఠశాలలకు చేరుస్తామని అనంతరం విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని వారు వివరించారు.

టిడిపి నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: మండలములోని చిట్లూరు గ్రామమునకు చెందిన టీడీపీ నాయకుడు గాలివీటి సురేంద్ర రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు, స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి శనివరం సురేంద్ర రెడ్డినీ పరామర్శించి,ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సురేంద్ర రెడ్డి త్వరగా కోలుకుని ప్రజాసేవ కొరకు ప్రజల మధ్యకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

ఇంటర్ విద్యను ఖరీదైన సరుకుగా మార్చిన కార్పొరేట్ కళాశాలలు

అకాడమీ పేర్లతో అక్రమంగా వెలసిన విద్యా వ్యాపార కేంద్రాలు
కోట్లు అర్జిస్తున్న బోగస్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి
ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : అక్రమంగా అనుమతులు లేకుండా నడుపుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని శనివారం కడప నగరంలోని ఆర్ఐఓకి కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను అత్యంత ఖరీదైన వ్యాపార వాణిజ్య కేంద్రంగా కార్పొరేట్ కళాశాలలు మార్చాయని, ఇదే అదునుగా అకాడమీ పేర్లతో అనుమతులు లేకపోయినా,

విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి నీట్, జేయిమేన్స్, ఎలైట్, ఎయిమ్స్, లాంటి పేర్లతో లక్షలాది రూపాయలు అంటే దాదాపు 50 వేల నుండి సంవత్సరానికి నాలుగు, ఐదు లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అర్హత కలిగిన లెక్చరర్లను ఏర్పాటు చేయకుండా నిరుద్యోగులను ఆసరాగా తీసుకొని విద్యను వ్యాపారంగా మారుస్తూ నాణ్యతను లోపించే విధంగా బోధిస్తూ డబ్బే ధ్యేయంగా నడుపుతున్నారని అక్రమంగా యదేచ్ఛగా కాంప్లెక్స్‌లలో కళాశాల నడుపుతున్న పాఠ్యపుస్తకాల పేరుతో10000, నుండి 30 వేల వరకు వసూలు చేస్తూ వాటిపైన చర్యలు తీసుకోవాలని నారాయణ, శ్రీ చైతన్య, కొన్ని జిల్లాలో ప్రైవేటు కళాశాలలు గుత్తాధిపత్యంగా ఏర్పడి ఎడ్యుకేషన్ మార్కెట్ మాఫియాగా చేస్తున్నారని అన్నారు. వెంటనే ఈ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని అలాంటి కళాశాల పైన అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి కే శివశంకర్, నాయకులు శివగంగాధర్ పాల్గొన్నారు.

కౌంటింగ్ సమయంలో అల్లర్లు చేస్తే ఉపేక్షించను

సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న హెచ్చరిక

విశాలాంధ్ర-సిద్దవటం : గ్రామాల్లో కౌంటింగ్ సమయంలో అల్లర్లు చేస్తే ఎవరిని ఉపేక్షించనని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న హెచ్చరించారు. సిద్దవటం మండలంలోని కడపాయ పల్లి హరిజనవాడ, లింగంపల్లి గ్రామాల్లో శనివారం నాకాబందీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ కౌంటింగ్ తర్వాత బైక్ ర్యాలీలు, టపాసులు పేల్చడం నిషేధమన్నారు. గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని, గొడవలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

54వ సారి రక్తదానం చేసిన సంఘసేవకుడు డా.సయ్యద్ అహ్మద్

విశాలాంధ్ర-సుండుపల్లె : హైదరాబాద్ నగరం నందు ఒక క్యాన్సర్ పేషెంట్ కు అత్యవసరంగా ప్లేట్ లేట్స్ అవసరం కాగా ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ స్వయంగా హైదరాబాద్ నందు గల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్లేట్ లేట్స్ దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 249 సార్లు రక్తదాత అయిన గోపరాజు శ్రీనివాస్ రాజు, 99 సార్లు రక్తదాత అయిన మహేందర్ రెడ్డి, టెక్నీషియన్లు నరసింహాచారి, శేషులు పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణ గ్రాంట్ ను సకాలంలో చెల్లించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ అభ్యాస వర్గ కార్యక్రమం శనివారం రాయచోటలోని స్థానిక వైవి నాగిరెడ్డి డిగ్రీ కళాశాల యందు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాఠశాల నిర్వహణ గ్రాండ్ ను విడుదల చేయకపోవడం వల్ల పాఠశాల నిర్వహణ చాలా కష్టతరంగా మారిందని తద్వారా నాణ్యమైన విద్య విద్యార్థులు అందడానికి ప్రభుత్వం ఆశించిన రీతిలో అందదని అన్నారు కావున వెంటనే గత రెండు సంవత్సరాల బకాయిలను అదే విధంగా రాబోయే విద్యా సంవత్సరం యొక్క గ్రాంట్ ను విడుదల చేసి పాఠశాలల సజావుగా జరిగే లాగున ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురాంమరియు జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను సకాలంలో పాఠశాల స్థాయికి చేరే లా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. నాగేశ్వరరావు మరియు దివాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె రమణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ పెండింగ్లో ఉన్న అమౌంట్లు వెంటనే క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలాజీ,జిల్లా కోశాధికారి శివశంకర్ జిల్లా మీడియా ఇన్చార్జ్ కే వెంకటేశ్వర్లు జిల్లా కార్యాలయ ప్రముఖ ఏ .రెడ్డి ప్రసాద్, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కవిత, సేవా కన్వీనర్ ఎం మల్లయ్య మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి - సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేద దళితులకు, గిరిజనులకు ఒక్కొక్క కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం అనంతరాజుపేట గ్రామ పంచాయతీలోని నారాయణరాజుపాడు ఎస్టికాలనీ వాసులతో సమావేశం అయ్యారు. స్థానిక సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8వ విడత భూ పంపిణీ చేపడతామని వైసిపి ప్రభుత్వం ప్రగల్బాలు పలికి తరువాత వదిలేసి పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుంటే ఈనెల 10వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ కాలనీ వాసులు చంగయ్య,సుబ్బరాయుడు,వెంకటేష్,ఈశ్వరమ్మ, సుబాషిణి పాల్గొన్నారు.